ఉత్సాహంగా బ్యాడ్మింటన్ క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు

నేటి నుంచి రాష్ట్రస్థాయి పోటీలు

పోటీ పడుతున్న క్రీడాకారులు

హనుమకొండ చౌరస్తా, జూలై 23 : ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికలకు బుధవారం నుంచి 26 వరకు వరంగల్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరిగే బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా మంగళవారం క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలలో 84 మంది బాయ్స్, 62 మంది గర్ల్స్ పాల్గొన్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రమేశ్‌కుమార్, రమేశ్‌రెడ్డి తెలిపారు. వీరిలో 26 మంది మెయిన్ డ్రాకి అర్హత సాధించారని, బుధవారం మెయిన్ డ్రా పోటీల్లో 83 మంది బాలురు 63 మంది గర్ల్స్ పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీల నిర్వహణకు 15 టెక్నికల్ ఆఫీషియల్స్‌ను నియమించినట్లు తెలిపారు. పోటీల ప్రారంభోత్సవానికి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారులు కిడాంబి నందగోపాల్, విద్యాదర్ రానున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే పోటీల్లో వరంగల్ క్లబ్ సెక్రటరీ ఎం రవీందర్‌రెడ్డి, ఎస్ రమేష్‌కుమార్, జితేందర్‌రెడ్డి, శోభన్‌కుమార్, నరేశ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాగకిషన్, వద్దిరాజు వెంకన్న, సంతోష్‌రెడ్డి, రాజ్‌కుమార్ అగర్వాల్, మోహన్‌రావు, వైకుంఠం, వీటీ ప్రసాద్, రాజేందర్, కిశోర్, శ్రీనివాస్‌రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు, వరంగల్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొంటారని వివరించారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

బీసీ గురుకులాల్లో యూత్‌కు ఉచిత శిక్షణ

ఆర్డీవో మనోహర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న నిర్వాహకులు

న్యూశాయంపేట, జులై 23 : అడ్వాన్స్డ్ లైఫ్ ఫౌండేషన్, జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్(జేసీఐ) జోన్-12 ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే పాఠశాల, కళాశాలల్లో యువత భవిష్యత్ కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ కోఆర్డినేటర్ నార్లాపురం రాజు తెలిపారు. మంగళవారం ఆర్డీవో మనోహర్‌రెడ్డికి సంస్థ చేపట్టనున్న కార్యక్రమాలపై వినతిపత్రం ఇచ్చారు. దీనికి ఆయన ఆమోదించినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ట్రైం, ఎమోషనల్ మేనేజ్‌మెంట్, డ్రగ్స్ అడిక్షన్, మొబైల్ అడిక్షన్, కమ్యూనికేషన్ నాయకత్వ లక్షణాలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు బదిలీ

శాయంపేట, జూలై 23 : సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలోని పలువురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయ్యారు. గట్లకానిపర్తి కార్యదర్శి నాగశ్రీ నడికూడ మండలం ధర్మారానికి, సాధన్‌పల్లి కార్యదర్శి సాంబశివరావు నడికూడ మండలానికి, నేరేడుపల్లి కార్యదర్శి రాజు ఆత్మకూరు మండలం కొత్తగట్టుకు, అప్పయ్యపల్లి కార్యదర్శి చామంతి ధర్మసాగర్ మండలం తాటికాయలకు బదిలీపై వెళ్లినట్లు అధికారులు తెలిపారు. అలాగే, మండలంలోని పలు గ్రామాల్లో పనిచేస్తున్న పలువురు కార్యదర్శులకు స్థానచలనం కలిగించి మరో ఊరికి బదిలీ అయినట్లు పేర్కొన్నారు. సూరంపేట కార్యదర్శి సంతోశ్ గంగిరేణిగూడేనికి, గంగిరేణిగూడెం రాధిక నేరేడుపల్లికి, జోగంపల్లి కార్యదర్శి అనూష కొప్పులకు, కొప్పులలో పనిచేస్తున్న దినేశ్ పరకాల మండలానికి, పరకాల మండలం పోచారం నుంచి కవిత జోగంపల్లికి వచ్చినట్లు వివరించారు. ప్రగతిసింగారం కార్యదర్శి కిరణ్ అప్పయ్యపల్లికి బదిలీ అయ్యారు. బదిలీ అయిన కార్యదర్శుల స్థానంలో కొత్తగా ఇతర మండలాల నుంచి వచ్చి విధుల్లో చేరినట్లు తెలిపారు. అలాగే మండల పరిషత్ ఆఫీసు సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ కూడా బదిలీ అయినట్లు సమాచారం.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో నారాయణ

గుడుంబా విక్రయిస్తే ప్రభుత్వ పథకాలు నిలిపివేత

పరకాల, జూలై 23 : నిబంధనలకు విరుద్ధంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా, సరఫరా చేసినా కఠినంగా శిక్షించడంతోపాటు ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు నిలిపివేస్తామని ఆర్డీవో కే నారాయణ తెలిపారు. పరకాల, నడికూడ మండలాలకు చెందిన గుడుంబా తయారీ, రవాణా, అమ్మకందారులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గుడుంబా రహిత మండలాలుగా తీర్చిదిద్దంలో భాగంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏసీపీ కిశోర్ కుమార్, ఎక్సైజ్ సీఐ తాతాజీ, విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ నర్సింహ, ఎక్సైజ్, ఎస్సైలు పాల్గొన్నారు.

ఉప్పల్ వాసికి డాక్టరేట్

బీ రమాదేవి

కమలాపూర్, జూలై 23: మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన బాసింగాల(మొండెద్దుల) రమాదేవి సోషియాలజీ విభాగంలో డాక్టరేట్ సాధించారు. వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో 15 ఏళ్లు కాంట్రాక్టు లెక్చరర్‌గా పనిచేసిన రమాదేవి ప్రస్తుతం రెగ్యులర్ లెక్చరర్‌గా జగిత్యాల జిల్లా కోరుట్ల పాలిటెక్నిక్ కళాశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆంగ్లంతో పాటు సోషియాలజీలో పీజీ చేయడంతో 2018లో కేయూలో పీహెచ్‌డీ ప్రవేశం పొందారు. ప్రొఫెసర్ డాక్టర్ అయిలయ్య పర్యవేక్షణలో 'మల్టిపర్పస్ ఫీమేల్ హెల్త్ వర్కర్స్ ఇన్ హెల్త్ సెక్టార్' అంశంపై పరిశోధనపై కేయూ అధికారులు డాక్టరేట్ ప్రకటించారు.

పంథిని సందర్శన

ఐనవోలు, జూలై 23 : మండలంలోని పంథిని గ్రామాన్ని జడ్పీ సీఈవో విద్యాలత మంగళవారం సందర్శించారు. వనమహోత్సవంలో భాగంగా ఆమె ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లుతో కలిసి మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఆమె వెంట ఏపీవో నక్క కుమారస్వామి, టేక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, మహిళ సంఘాల నాయకులు, కరోబార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

బీసీ-ఏలో చేర్చాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 23 : మేర కులస్తులను బీసీ డీ నుంచి ఏలోకి చేర్చాలని తెలంగాణ మేర సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ మునిగాల రాము, వ్యవస్థాపక అధ్యక్షుడు సంగ వెంకటరాజం, సలహాదారు మునిగాల రమేశ్ కోరారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థాయిల్లో మేర కులస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వపరంగా యూనిఫాంలు కుట్టే టెండర్లు మేర కులస్తులకే ఇవ్వాలనికోరారు. మేర జాక్ కోకన్వీనర్లు సింగ్ విష్ణు, కేవన్ స్వామి, కీర్తి జయంత్, రాయబారపు సంతోష్, గట్ల రవీందర్, గూడూరు ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, **G.RAVEENDHAR** (Old Name). **S/o. VENKAIAH,** R/o. H.No. 22-8-52, Doctors Colony, Phase - II, Warangal -506002, T.S., That have changed my name as **GATLA RAVINDER** (New Name), **S/o. VENKAIAH.**
NTW-0407

CHANGE OF NAME
★I, **NIMMANI SANTOSH, S/o. SRIHARI,** R/o. H.No. 19-10-207, Shambunipet, Rangashaipet, Warangal Dist.- 506002, T.S., Have changed my name as **NIMMANI SANTHOSH, S/o. SRIHARI.**
NTW-00

★I, **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPAL CHARY** (Old Name), R/o. Jaggannapet (v), Mulugu(mdl) & Dist.-506343, T.S., Have changed my name as **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPALA CHARY** (New Name).
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

జీఎంహెచ్‌లో మెరుగైన సేవలందించాలి

- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
- దవాఖానలో ఆకస్మిక తనిఖీ
- గంటకు పైగా పరిశీలన

హనుమకొండ చౌరస్తా : జీఎంహెచ్‌లో తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ చౌరస్తా, జూలై 23 : హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన(జీఎంహెచ్)లో మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. మంగళవారం దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యుల వివరాల గురించి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంవో డాక్టర్ అంబరీష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్‌ను కలెక్టర్ పరిశీలించారు. వైద్యసేవలకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. మందులను పరిశీలించి, దవాఖానలో సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, హెచ్ఐవీ టెస్ట్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. గంటకుపైగా దవాఖానలో ప్రతి విభాగాన్ని ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఆటోమెటిక్ జనరేటర్లతో చర్యలు చేపట్టాలన్నారు.

కలెక్టర్‌కు టీఎన్జీవోస్ నాయకుల సన్మానం

ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించినందుకు హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రావీణ్యను సంఘం నేతలు సన్మానించారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికల రాజేశ్, నాయకులు శ్యాంసుందర్, కత్తి రమేశ్, లక్ష్మీప్రసాద్, సలీం, సురేశ్, రాజేశ్ ఖన్నా, రాజీవ్ అనూప్, ప్రణయ్, శ్రీనివాస్, వెంకన్న, అజీమ్ రఫీ, అశోక్, సుధాకర్, మహబూబ్ పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటాలి

వరంగల్ : వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 15 నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో వన మహోత్సవంపై సమీక్ష నిర్వహించారు. ఇచ్చిన టార్గెట్లను మున్సిపల్, హార్టికల్చర్, నీటి పారుదల, ఆర్‌అండ్‌బీ, డీఆర్‌డీఏ శాఖలు పూర్తి చేయాలన్నారు. డీఆర్‌డీఏ ద్వారా ఈజీఎస్ స్కీంలో భాగంగా మునగ, పామ్ అయిల్, తోటలను వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. విద్యాశాఖ అధికారులు హెచ్ఎంలతో మాట్లాడి కిచెన్ గార్డెన్‌ను పూర్తి చేయాలన్నారు. నీటి పారుదల శాఖ మండలానికి ఒక చెరువు, మున్సిపల్ అధికారులు పట్టణ ప్రాంతాల్లో ఒక చెరువును గుర్తించి మొత్తం 12 చెరువు వద్ద మొక్కలు నాటాలన్నారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో 74 కిలోమీటర్లు రహదారుల పక్కన మొక్కలు నాటాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీవో నాగ పద్మజ, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు దోహదం

ఇందిరా మహిళా శక్తి పథకం మహిళా సాధికారతకు దోహదపడుతుందని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో ఈ పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తిపై కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రగతి నివేదిక అందజేస్తుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు బ్రాండింగ్, లేబులింగ్, మార్కెటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వారం రోజుల్లో అన్ని శాఖలు, బ్యాంకర్లు, సెర్ప్ సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. సమావేశంలో అదనపు డీఆర్డీవో సుధీర్, డీపీఎం శ్రీకాంత్, ప్రకాశ్, అనిల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. కాగా, ఆసరా పింఛన్ల పంపిణీపై నిర్వహించిన సమీక్షలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పింఛన్లపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.

నేడు కేటీఆర్ జన్మదిన వేడుకలు

హనుమకొండ చౌరస్తా, జూలై 23: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, 10 గంటలకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారులకు కానుక, 10.30 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్, పశ్చిమ నియోజవర్గంలోని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, దవాఖానల్లో పండ్ల పంపిణీ, హరితహారం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు.

జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం

వరంగల్, జూలై 23 : హనుమకొండ జిల్లాలో సాధారణ వర్షాపాతం కంటే తక్కువ నమోదైంది. 11 మండలాలలో వర్షపాతం నమోదు కాలేదు. మూడు మండలాల్లోనే సాధారణ వర్షాపాతం కంటే తక్కువ స్థాయిలో వర్షాపాతం నమోదైంది. మంగళవారం జిల్లాలో సరాసరి 0.1 మిల్లిమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. హనుమకొండ మండలంలో 0.4 మీ.మీ, ఎల్కతుర్తిలో 0.3, నడికుడలో 0.1 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైంది. కాగా, జిల్లాలోని భీమదేవరపల్లి, వేలేరు, కమలాపూర్, హసన్‌పర్తి, ధర్మసాగర్, కాజీపేట, ఐనవోలు, పరకాల, దామెర, ఆత్మకూరు, శాయంపేట మండలాల్లో 0.0 వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

బల్దియా ఎస్ఈ కృష్ణారావు బదిలీ

ఈఈ రాజయ్యకు బాధ్యతలు

వరంగల్, జూలై 23 : గ్రేటర్ కార్పొరేషన్ ఎస్ఈ కష్ణారావు బదిలీ అయ్యారు. ఆయనను గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ మంగళవారం మున్సిపల్ ఈఎన్‌సీ ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగ విరమణ సమయం దగ్గరలో ఉన్న నేపథ్యంలో ఆయనను బదిలీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, బల్దియాలో ఈఈగా విధులు నిర్వర్తిస్తున్న రాజయ్యకు ఎస్ఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

'ఉద్యోగులను నిరాశపరిచిన బడ్జెట్'

శాయంపేట, జూలై 23 : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగులను తీవ్రంగా నిరాశ పర్చిందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు తెలిపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రతిసారి ఉద్యోగస్తులను కేంద్ర ప్రభుత్వం నిరాశ పరుస్తోందని పేర్కొన్నారు. ఈసారి కూడా పాత పన్ను స్లాబుల విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదని, 80సీ పరిమితిని కూడా పెంచలేదని తెలిపారు. కేవలం కొత్త పన్ను విధానం స్లాబులను మార్చారని, పాత పన్ను విధానం స్లాబ్‌లో ఎలాంటి మార్పులు లేకపోవడం ఉద్యోగస్తుల్లో తీవ్ర నిరాశ కలిగిందని తెలిపారు. బడ్జెట్లో తెలంగాణకు పెద్దగా కేటాయింపులు లేకపోవడం కూడా బాధాకరమని పేర్కొన్నారు.

అదనపు కలెక్టర్ రాధికాగుప్తాను సన్మానిస్తున్న కలెక్టర్, గ్రేటర్ కమిషనర్

అదనపు కలెక్టర్ రాధికాగుప్తాకు ఘన వీడ్కోలు

వరంగల్, జూలై 23 : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధులను అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సమర్థవంతంగా నిర్వహించారని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా వీడ్కోలు సమావేశం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఆమె భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో గణేశ్, ఆర్డీవో వెంకటేశ్, ఎక్సైజ్ సూపరిటెండెంట్ చంద్రశేఖర్, ఉద్యోగ సంఘం నాయకులు రాజేందర్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కాలు పట్టివేత

భీమదేవరపల్లి/వేలేరు/హసన్‌పర్తి, జూలై 23 : జిల్లాలో వివిధ చోట్ల నిషేధిక గుట్కా, పొగాకు ఉత్పత్తులను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం భీమదేవరపల్లి క్రాస్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ముప్పారం గ్రామానికి చెందిన కాసగోని యాకయ్య అదే గ్రామానికి చెందిన కందిమల్ల వేణుగోపాల్ ఆటోలో గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు. అలాగే, వేలేరు మండలంలోని పీచరలో రాగి సంతోష్, మారబోయిన అశోక్ నిషేధిత గుట్కా, అంబర్లను విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు తనిఖీ చేసి రూ.3788ల విలువైన గుట్కా, అంబర్లను పట్టుకున్నట్లు ఎస్సై డీ హరిత తెలిపారు. అలాగే, హసన్‌పర్తి మండలం అనంతసాగర్‌కు చెందిన మాచర్ల రమేశ్ కిరాణ షాపులో పోలీసులు తనిఖీ చేయగా రూ.5,585 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లు దొరికినట్లు సీఐ సురేశ్ తెలిపారు. వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వివరించారు.

శిక్షణకు హాజరైన విద్యార్థులతో అధికారులు

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 23 : పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి, జిల్లా ఎన్‌జీసీ కన్వీనర్ ఎస్ శ్రీనివాసస్వామి సూచించారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ ఆధ్వర్యంలో ఎకోక్లబ్ పాఠశాలల విద్యార్థులకు ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ తయారీ, కంపోస్టు గుంతల నిర్వహణపై కేయూసీ రోడ్‌లోని వికాస్ హైస్కూల్‌లో మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసస్వామి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల వినియోగం రోజురోజుకూ పెరిగిపోతున్నదని, దాని వల్ల జరిగే పర్యావరణ విధ్వంసాన్ని విద్యార్థులు గుర్తించి, తమ ఇంటి నుంచే మార్పును తీసుకొని రావాలని సూచించారు. శక్తివనరుల సద్వినియోగం, విద్యుత్ పొదుపు కోసం ట్యూబ్‌లైట్లు దోహదం చేస్తాయన్నారు. మాస్టర్జీ విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి వృత్తిని ఎంచుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలన్నారు. వర్క్‌షాపులో జిల్లాలోని 50 ఎకో క్లబ్ పాఠశాలల నుంచి 150 విద్యార్థులు, ఎకో క్లబ్ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు 50 మంది పాల్గొనగా నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ కోఆర్డినేటర్ బీ విద్యాసాగర్ విద్యార్థులకు టోపీలు, పెన్, నోట్ ప్యాడ్స్ అందజేశారు. ఎల్ఈడీ ట్యూబ్ లైట్ తయారీని కే కిరణ్, కంపోస్టు గుంతల నిర్వహణపై ఎస్ సాయితేజస్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వికాస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వాణి, నాగరాజు పాల్గొన్నారు.

ముగ్గురి అరెస్టు

ఆత్మకూరు, జూలై 23 : మండలంలోని గూడెప్పాడ్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా మంగళవారం రాత్రి గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఆర్ సంతోష్‌కుమార్ తెలిపారు. గూడెప్పాడ్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి, ఆత్మకూరు గ్రామానికి చెందిన గోవింద్ సృజన్‌కుమార్, కక్కు అఖిల్ కలిసి గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్నారు. దీంతో వీరిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్, సిబ్బంది రమేశ్ పాల్గొన్నారు.

వృద్ధురాలి పుస్తెల తాడు చోరీ

కమలాపూర్, జూలై 23 : మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు తుమ్మ లక్ష్మి మెడలో చైన్ స్నాచింగ్ జరిగినట్లు సీఐ హరి క్రిష్ణ మంగళవారం తెలిపారు. లక్ష్మి తెల్లవారుజామున మూత్ర విసర్జన కోసం బయటకు రావడంతో గుర్తుతెలియని వ్యక్తి మెడలోని పుస్తెల తాడు బలవంతంగా తెంపుకుని పారిపోయినట్లు పేర్కొన్నారు. సుమారు రెండు తులాల పుస్తెలతాడు ఎత్తుకెళ్లిన విషయం తెలుసుకున్న కాజీపేట ఏసీపీ తిరుమల్ సంఘటన స్థలానికి వెళ్లి వృద్ధురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

సహాయ కేంద్రం ఏర్పాటు

శాయంపేట, జూలై 23 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో పేర్లు లేని వారి కోసం శాయంపేటలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని మంగళవారం ఏవో గంగాజమున ప్రారంభించారు. రుణమాఫీ కాని వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రుణమాఫీ కాని రైతులు సహాయ కేంద్రంలో దరఖాస్తు సమర్పించాలని ఏవో సూచించారు.

ఆర్థికసాయం

హనుమకొండ చౌరస్తా, జూలై 23 : అనారోగ్యంతో బాధపడుతున్న నలంద డిగ్రీ కాలేజీ గణిత అధ్యాపకుడు తాటిపాముల తిలక్ వైద్య సేవల కోసం కేయూ పరిధిలోని తోటి అధ్యాపకులు కలిసి సేకరించిన రూ.లక్ష ఆర్థికసాయాన్ని మంగళవారం మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ చేతులమీదుగా అందజేశారు. తిలక్ తండ్రి చిన్నతనంలోనే చనిపోగా తనకు తోడు నీడలా ఉన్న తమ్ముడు రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. తల్లి కోటేశ్వరి(62)కి కుమారుడికి సేవలు చేయడం, వైద్య ఖర్చులు భారంగా మారాయి. తిలక్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మురళీనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేశ్, భాస్కర్, నరహరి, యుగంధర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

'రైతులు అధైర్యపడొద్దు'

ఆత్మకూరు, జూలై 23 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావుకు ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ బొజ్జారెడ్డి, ఆత్మకూరు పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్‌తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో ఆయన సానుకూలంగా స్పందించి మిగిలిపోయిన రైతుల రుణమాఫీ త్వరలో జరుగుతుందని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, అధైర్యపడవద్దని తెలిపారు.

రఘునందన్‌రావుకు బొకే అందిస్తున్న మార్నేని

పారిశుధ్య నిర్వహణ మెరుగు పడాలి

- మేయర్ గుండు సుధారాణి
- అధికారులతో సమీక్ష

సమీక్షిస్తున్న మేయర్ సుధారాణి, కమిషనర్

వరంగల్, జూలై 23 : గ్రేటర్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె పారిశుధ్య నిర్వ